
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
ఆదివారం 6 ఏప్రిల్ 2025



ఉష్ణోగ్రత
గరిష్ఠం 38.6
కనిష్ఠం 19.9

# సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

- ఆరోగ్యకర ఉత్పత్తులతో రోగాలు దూరం
- కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూవిజ్ఞాన శాఖ మంత్రి జితేంద్ర సింగ్
- ముగిసిన ప్రకృతి-సేంద్రియ సమ్మేళనం



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

శంకర్‌పల్లి, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మనిషికి రోజురోజుకూ కొత్తరకం రోగాలు దరిచేరుతున్నాయని, వీటన్నింటికీ పరిష్కార మార్గమే సేంద్రియ వ్యవసాయమని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూవిజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలోని బద్దం సురేందర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో రెండు రోజుల పాటు జరిగిన ప్రకృతి-సేంద్రియ రైతు సమ్మేళనం-2025 శనివారం ముగిసింది. చివరిరోజు జితేంద్రసింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టాళ్లలో వ్యవసాయ యంత్రాలను పరిశీలించారు. కొత్త యంత్రాలను తయారు చేసిన వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ... ప్రకృతితో మిళితమైన సేంద్రియ వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరముందని అన్నారు. కొవిడ్ సమయంలో ఎలాగైతే ఏరికోరి ఆహారం ఎంచుకున్నామో.. అదేవిధంగా సేంద్రీయ వ్యవసాయంతో పండించిన పంటలనే ఆహారంగా తీసుకుంటే రోగాలు దరిచేరవన్నారు. జమ్మూకశ్మీర్, ఉత్తరాఖండ్ తదితర కొండ ప్రాంతాలలోని వారికి కేంద్ర ప్రభుత్వం మన్‌కీబాత్ కార్యక్రమంలో భాగంగా లావెండర్ ఉత్పత్తి కోసం 3వేల మందిని ప్రోత్సహించారని ఆయన వివరించారు. లావెండర్‌తో అత్తరు తయారు చేస్తారని, దీంతో కొండ ప్రాంతాలలోని వారికి ఉపాధి లభిస్తుందని ఆయన అన్నారు. కొండ ప్రాంతాలలో ఫ్లోరికల్చర్ (పూలసాగు)ను సైతం ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లో పండించే పువ్వులనే జనవరిలో అయోధ్య రామమందిరంలో

మిగతా 8వ పేజీలో...

## సన్నబియ్యంతో పేదలకు నాణ్యమైన భోజనం

- పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

7



మోమిన్‌పేట్ గ్రామంలో రోడ్డుపై పారుతున్న మురుగు

చౌదరిగూడ: లాల్‌పహడ్‌లో ఎస్‌డీఎఫ్ నిధులు లేక పనులు చేయకుండా వదిలేసిన పైపులు

# పడకేసిన పల్లె పాలన

*పల్లెల్లో అభివృద్ధి పడకేసింది. ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పాటు, నిధుల కొరత కారణంగా పంచాయతీలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. గతంలో చేపట్టిన పనులు కూడా నిధులు లేక నత్తనడకన సాగుతున్నాయి. గతేడాది సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యేకాధికారులకు పాలన అప్పగించిన సంగతి తెలిసిందే. పలు చోట్ల ఒకే అధికారికి రెండు మూడు గ్రామాల బాధ్యతలు అప్పగించారు. దీంతో అనేకచోట్ల అధికారులు వారానికి ఒక రోజు కూడా ఆ పంచాయతీలవైపు చూడడం లేదు. దీంతో సమస్యల భారం పెరిగి పంచాయతీ కార్యదర్శులు సతమతమవుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో 549, వికారాబాద్ జిల్లాలో 585, మేడ్చల్ జిల్లాలో 34 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అయితే ఇటీవలే మేడ్చల్‌లోని 34 గ్రామాలను కూడా సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేసిన విషయం విదితమే.*

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో 13 నెలలుగా పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఏడాది నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పంచాయతీల నిర్వాహణకు నెలకు రూ. 20వేల వరకు ఇస్తున్నారు. అయితే ఇవి ఎందుకు సరిపోవడం లేదని వాపోతున్నారు. పంచాయతీ ఆపరేటర్లు, పారిశుధ్య కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్ల జీతాలతో పాటు ట్రాక్టర్లు, వీధి దీపాల నిర్వహణకు కూడా ఆ నిధులు సరిపోక కార్యదర్శులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నిర్వహణ బాధ్యతలు కార్యదర్శులపైనే ఉండడంతో అప్పులు చేసి ఏదో విధంగా

మిగతా 7వ పేజీలో...

### కరువైన ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ

- అస్తవ్యస్తంగా పారిశుధ్యం.. తాగునీటికి తండ్లాట
- నత్తనడకన సాగుతున్న అభివృద్ధి పనులు
- గ్రాంట్లు విడుదల చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- నిధుల్లేక చిన్న పంచాయతీలు విలవిల
- సకాలంలో జీతాలందక ఆందోళనలో కార్మికులు
- అప్పులు చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు
- ఆందోళనలో ఆయా పంచాయతీల ప్రజలు
- రంగారెడ్డిలో 549, వికారాబాద్‌లో 585 గ్రామాలు

ఆంధ్రజ్యోతి కథనం

## అక్షర సత్యం

అర్హత లేని వైద్యులను కట్టడి చేయండి
ఎమ్మెల్యేతో ఐఎంఏ ప్రతినిధులు భేటీ



ఎమ్మెల్యే వీర్లపల్లితో మాట్లాడుతున్న ఐఎంఏ ప్రతినిధులు

షాద్‌నగర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : "ఔను... ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనం అక్షర సత్యం.. ప్రతి విషయాన్ని పూస గుచ్చినట్లు రాశారు.. ఇక ఆర్‌ఎంపీలు, పీఎంపీలను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోండి" అంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కోరారు. ఈ మేరకు శనివారం ఉదయం షాద్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ నాగవర్ధన్‌రెడ్డితో ప్రతినిధుల బృందం ఎమ్మెల్యేతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌ఎంపీ, పీఎంపీలను గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. షాద్‌నగర్ పట్టణంలో తిష్టవేసి క్వాలిఫైడ్ వైద్యులకు మించి వారు వైద్యం చేస్తున్నారని తెలిపారు. అవసరం ఉన్నా లేకున్నా మోతాదుకు మించి యాంటీబయోటిక్స్ ఇంజక్షన్లు ఇస్తున్నారు. అవి ప్రాణాంతకరంగా మారినప్పుడు క్వాలిఫైడ్ ఆస్పత్రులకు సిఫార్సు చేస్తున్నారు. ఆ సమయంలో సదరు అనారోగ్యుడిని కాపాడటానికి తాము చేస్తున్న ప్రయత్నంలో రోగి మరణిస్తే తమ ఆస్పత్రులపై దాడులు, ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. ఇక నుంచి ఆర్‌ఎంపీలు, పీఎంపీలు పరిమితికి మించి వైద్యం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు. ఇదే సందర్భంలో ధన్వంతరి వైద్యులు సమావేశం ఏర్పాటు చేసుకుని.. ఎవరూ కూడా పరిమితికి మించి వైద్య చేయరాదని తీర్మానించారు.



నాగన్‌పల్లిలో సాగు చేసిన చామగడ్డ పంట

Sunday Special

# చామగడ్డకు కేరాఫ్ నాగన్‌పల్లి



చామగడ్డను మార్కెట్‌కు తరలించేందుకు బస్తాల్లోకి నింపుతున్న రైతులు(ఫైల్)

### మార్కెట్ సౌకర్యం కల్పించాలి



గ్రామంలో ఉన్న మెజార్టీ రైతులు చామగడ్డ పంటనే సాగు చేస్తున్నారు. ఎకరం పొలంలో చామగడ్డ సాగు చేశా. రూ. లక్ష పెట్టుబడి పెట్టాను. నెల రోజుల్లో పంట చేతికొస్తది. లాభాలు బాగున్నాయి. చాలా మంది రైతులం ఇదే పంటను నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. మార్కెట్ సౌకర్యం లేక హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తుంది. ఇబ్రహీంపట్నంలో మార్కెట్ సౌకర్యం కల్పిస్తే బాగుంటుంది.

– దారు కాంతారావు, రైతు, నాగన్‌పల్లి

### ఇరవై ఏళ్లుగా ఊరంతా ఒకే పంట సాగు

- పెట్టుబడి ఎక్కువైనా లాభాలు అధికం
- ఏడాది పొడవునా పంట దిగుబడి
- నగరంలోని మార్కెట్లకు సరఫరా
- ఆదర్శంగా నిలుస్తున్న గ్రామ రైతులు

ఆదిబట్ల, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వర్షాధారిత ప్రాంతం అయినప్పటికీ వ్యవసాయాన్నే నమ్ముకొని ఇక్కడి రైతులు జీవనం సాగిస్తున్నారు. బోర్లు, బావులపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. వరి లేదంటే ఆకుకూరలు, కూరగాయలు, ఆరుతడి పంటలు వేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే మండల పరిధిలోని నాగన్‌పల్లి ఊరు ఊరంతా చామగడ్డ సాగు బాట పట్టింది. చిన్న, సన్నకారు రైతుల నుంచి మొదలుకొని పెద్ద రైతుల వరకు ఈ పంటను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పెట్టుబడి ఎక్కువే అయినప్పటికీ లాభాలు సైతం అదేస్థాయిలో ఉండడంతో చామగడ్డ పంట ఆసక్తి చూపుతున్నారు. 20 ఏళ్లుగా చామగడ్డ పంటను నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటున్నారు. నాగన్‌పల్లి గ్రామ రైతులు చామగడ్డ పంటను

మిగతా 7వ పేజీలో...

## కార్మికులపై వేధింపులు ఆపాలని ఆందోళన



ధర్నాలో కార్మికులు, సీఐటీయూ నాయకులు

కందుకూరు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): వేధింపులకు పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సీఐటీయు నాయకులతో కలిసి మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులు ఆందోళనకు దిగారు. శనివారం మండలంలోని ముచ్చర్ల నీటిశుద్ధి కేంద్రం వద్ద ధర్నా చేపట్టారు. కందుకూరు, యాచారం మండలాల సీఐటీయు కార్యదర్శులు బుట్టి బాల్‌రాజ్, చందునాయక్, జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య పాల్గొని మాట్లాడారు. కాంట్రాక్టర్ వేధించడంతో కొత్తపల్లి గ్రామంలో మిషన్ భగీరథలో పంపు ఆపరేటర్‌గా పనిచేస్తున్న యాచారం జంగయ్య గతనెల 17న విధి నిర్వహణలో ఉండగానే పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా ఎవరూ పరామర్శించ లేదన్నారు. ఆందోళనను అధికారులు స్పందించలేదు. దీంతో నీటిశుద్ధి కేంద్రం గేటు లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న గ్రీన్‌ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ సీఐ లిక్కి కృష్ణంరాజు ధర్నా చేస్తున్న ప్రాంతానికి వచ్చి నాయకులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జంగయ్య వైద్య ఖర్చులు భరిస్తామని మిషన్ భగీరథ యాజమాన్యం అంగీకరించడంతో ఆందోళనకారులు శాంతించారు. యాదయ్య, జంగయ్యగిరి, బుగ్గరాములు, శ్రీను, రామచంద్రి పాల్గొన్నారు.

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కల్యాణోత్సవానికి రామాలయాలు ముస్తాబయ్యాయి. రంగురంగుల విద్యుత్‌దీపాలు, పచ్చటి తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేశారు

- ఆమనగల్లు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి)




ముస్తాబైన ఆమనగల్లు ఆంజనేయ స్వామి దేవాలయం



ధనరాశి రామాలయంలో మూలవిరాట్

## భూములు వాపస్ ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీ భూములు వాపస్ ఇస్తామని ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాటను రేవంత్ సర్కార్ నిలబెట్టుకోవాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇబ్రహీంపట్నంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. ఫార్మాసిటీపై క్లారిటీ ఇవ్వకుండా ఫోర్త్‌సిటీతో పాటు మరిన్ని సంస్థలు ఏర్పాటు చేస్తామని ఇక్కడి ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఫార్మాలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 120 గజాల స్థలానికి పట్టాలు కూడా ఇవ్వడం కూడా జరిగిందని, ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పొజిషన్ చూపలేకపోయామని కిషన్‌రెడ్డి చెప్పారు. వీరికి వెంటనే పొజిషన్ చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేగాక ఫార్మా కోసం భూసేకరణ చేసిన గ్రామాల్లో నిషేధిత జాబితాలో ఉన్న భూములను ఆన్‌లైన్ చేసి రైతుభరోసా ఇవ్వాలన్నారు. యాచారం మండలం మొండిగౌరెల్లిలో పారిశ్రామిక పార్కు, రావిర్యాల ఔటర్ రింగు రోడ్డు నుంచి ఫ్యూచర్ సిటీ వరకు గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు కోసం నోటిఫికేషన్ వేశారని, పరిహారం విషయంలో రైతులతో సంప్రదించి ధర నిర్ణయించకుండా ఏకపక్షంగా వెళ్తామంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ భూముల విషయమై సోమవారం ఎమ్మెల్యే సబితారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలువనున్నట్లు ఆయన చెప్పారు. మంత్రి పదవి రాకుంటే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తన పదవికి రాజీనామా చేస్తానని చేసిన ప్రకటనపై కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఏది ఏమైనా మాటకు కట్టుబడి రాజీనామాకు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో యాచారం బీఆర్‌ఎస్ నాయకులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్యా బాష, బోడ కృష్ణలు ఉన్నారు.

## ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యకర ఉత్పత్తులు

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



విత్తనాల పండుగలో స్టాల్స్‌ను పరిశీలిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

కడ్తాల్, ఏప్రిల్5(ఆంధ్రజ్యోతి): దేశీయ సాంప్రదాయ విత్తనాలు పరిరక్షించుకొని, ప్రకృతి ఆధారిత సేంద్రియ వ్యవసాయంపై రైతులకు దృష్టి సారించాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. సేంద్రియ ఎరువులను వినియోగించి నాణ్యమైన, ఆరోగ్య కరమైన ఆహార ఉత్పత్తులు మార్కెట్‌లోకి తీసుకువచ్చేందుకు రైతులు కృషి చేయాలన్నారు. కడ్తాల మండలం అన్మాస్‌పల్లి ది ఎర్త్ సెంటర్‌లో సీజీఆర్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ తొలి విత్తన పండుగ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి సోదరుడు మనోహర్‌రెడ్డి, సీజీఆర్ ఫౌండర్ లీలాలక్ష్మారెడ్డితో కలిసి పలు రాష్ట్రాలకు చెందిన రైతులు సేంద్రియ పద్ధతులలో పండించిన పంటలు, తయారు చేసిన ఆహార పదార్థాలు, విత్తనాల స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. ఎర్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను సైతం ఆయన పరిశీలించారు. అనంతరం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు కోర్పోలు లీలాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో విధాన విశ్లేషకుడు దొంతి నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుఖేందర్ రెడ్డి మాట్లాడారు.

### భూతాపం పెరిగే కొద్దీ ఆహార ఉత్పత్తి తగ్గుతోంది : మోహన్ గురుస్వామి

భూతాపం కారణంగా ఆహార ఉత్పత్తి తగ్గడంతో పాటు జీవ వైవిధ్యంలో మార్పులు, విపత్తులకు దారి తీసే అవకాశముందని ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు మోహన్ గురుస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. ఒక డిగ్రీ సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత

మిగతా 8వ పేజీలో...

## శ్రీరామ నవమిని ప్రశాంతంగా జరుపుకోవాలి


కొత్తూర్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి):శ్రీరామనవమి వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని శంషాబాద్ జోన్ ఏసీపీ శ్రీనివాస్‌రావ్ అన్నారు. ఇన్ముల్‌నర్వ రైతు వేదిక ఆవరణలో శనివారం నిర్వహించిన శాంతి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సీతారాముల కల్యాణం, శోభాయాత్ర శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. శోభయాత్రలో డీజేలకు అనుమతి లేదన్నారు. బందోబస్తులో పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తూర్, నందిగామ ఇన్‌స్పెక్టర్లు నర్సింహారావు, ప్రసాద్, ఎస్‌ఐ మురళిగౌడ్, పోలీస్ సిబ్బంది, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌రావ్

## దోశలో బొద్దింక.. కస్టమర్ అవాక్కు!

● హోటల్ నిర్వాహకులకు జరిమానా



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం టౌన్ డాక్‌బంగ్లా పక్కన గల శ్రీ రాఘవేంద్ర ఉడిపి హోటల్‌లో శనివారం ఓ కస్టమర్ దోశకు ఆర్డరిస్తే అందులో బొద్దింకొచ్చింది. ఇబ్రహీంపట్నంకు చెందిన కుమార్ టిఫిన్ చేసేందుకు కుటుంబీకులతో హోటల్‌కు వెళ్లాడు. ఆర్డర్ చేసిన దోశలో బొద్దింక రావడంతో అవాక్కయ్యారు. దాంతో అతడు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. మున్సిపల్ అధికారులు హోటల్‌కు వచ్చి నిర్వాహకులను మందలించి రూ.2500 జరిమానా విధించారు. అధికారులు ఆహార భద్రత అధికారులకు ఫిర్యాదు చేశారు.

## ప్రతీ హిందూ శ్రీరామున్ని కొలవాలి

మహేశ్వరం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ప్రతీ హిందూ శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీతరామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం నాగిరెడ్డిపల్లెలో శ్రీరామ ఉత్సవాలు జరిగాయి. ఆమె మాట్లాడుతూ.. తండ్రితో, కొడుకుతో, భార్యతో, సోదరులతో ఎలా మెదలాలో ఆచరించి చూపిన మహానుభావుడు శ్రీరాముడన్నారు. కుటుంబ విలువలు, పెద్దలను గౌరవించే విషయాలపై తల్లిదండ్రులు పిల్లలకు నేర్పాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజు, మీన, రాఘవేందర్, ఈశ్వర్, చెన్నారెడ్డి, శ్రీకాంత్, శేఖర్, మల్లేశ్ పాల్గొన్నారు.



ఉత్సవాల్లో మాట్లాడుతున్న సునీత

## ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు

ఆమనగల్లు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): దైవ కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరు పాలుపంచుకోవాలని, కల్వకుర్తి నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి, భక్తులకు సదుపాయాల కల్పనకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా తోడ్పాటునందిస్తున్నట్లు టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆవరణలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసే మినరల్ వాటర్ ప్లాంట్‌కు సుంకిరెడ్డి భూమిపూజ చేశారు. ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఆయన్ను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పాలక మండలి చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఈవో సత్యచంద్రారెడ్డి, నిఖిల్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఆయూబ్ పాషా, రమేశ్, సమీర్ పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## 7న కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ



కార్యాచరణపై సమావేశమైన జేఏసీ నాయకులు

మహేశ్వరం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్‌సిటీలో విలీనం చేసేంత వరకు ప్రారంభించిన ఉద్యమం ఆగదని, అందుకు ఈ నెల 7న మహేశ్వరం నుంచి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఐదు వందల బైకులతో ర్యాలీ ఉంటుందని ఫ్యూచర్‌సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి అన్నారు. శనివారం మహేశ్వరంలోని కర్నాటి కళాభవన్‌లో ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాదుకు, విమానాశ్రయానికి, ఫ్యూచర్‌సిటీకి ఆనుకొని ఉన్న మహేశ్వరం మండల గ్రామాలను ఫ్యూచర్‌సిటీలో విలీనం చేయాలన్నారు. తుమ్మలూరు, మొహబ్బత్‌నగర్ గ్రామాలను మాత్రమే ఫ్యూచర్‌సిటీలో విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిదన్నారు. అన్ని పంచాయితీలను ఫ్యూచర్‌సిటీలో కలపాలన్నారు. మహేశ్వరాన్ని ఫ్యూచర్‌సిటీలో విలీనం చేయకపోతే అఖిలపక్షనాయకుల కార్యాచరణతో ముందుకు వెళ్తామన్నారు. కలెక్టరేట్‌కు తలపెట్టిన బైక్ ర్యాలీ అనుమతి కోరుతూ అధికారులకు వినతిపత్రం ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ గౌరవాధ్యక్షుడు కర్నాటి మనోహర్, ప్రధాన కార్యదర్శి యాదగిరిగౌడ్, బి.నర్సింహ్మాయాదవ్, పి.సుదర్శన్‌యాదవ్, దత్తునాయక్, చంద్రయ్య, రమేష్, సీతారామ్‌నాయక్ పాల్గొన్నారు.

## టైరు పేలి ఔటర్‌పై పాల వ్యాన్ బోల్తా



రింగ్ రోడ్డుపై బోల్తాపడిన పాల వ్యాన్

కీసర రూరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): టైర్ పేలి పాల వ్యాన్ బోల్తా పడింది. ఈ ఘటన శనివారం మండల పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. పాలవ్యాన్ హయత్‌నగర్ నుంచి శామీర్‌పేట వైపునకు ప్రయాణిస్తోంది. టైర్ పేలటంతో ఔటర్ రింగ్‌రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో వ్యాన్ బోల్తా పడింది. వ్యాన్ వెనకాల కంటైనర్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. అందులోని పెరుగు ప్యాకెట్ల ట్రేలు రోడ్డుపైన చెల్లాచెదురుగా పడ్డాయి. డ్రైవర్ మహేష్, వాహనంలో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులు మట్టి పరీక్ష చేయించుకోవాలి



రైతులకు సూచనలు ఇస్తున్న ప్రాజెక్ట్ మేనేజర్

మాడ్గుల, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): రైతులు తమ నేలల పరీక్షలు చేయించుకొని పోషక లోపాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ రైతులకు సూచించారు. శనివారం నాగిళ్లలోని రైతు వేదికలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా వ్యవసాయశాఖ సౌజన్యంతో భూసార పరీక్ష ఆవశ్యకతపై వివరించారు. కిట్లు పంపిణీ చేశారు. రత్నాకర్ మాట్లాడుతూ.. భారత వరి పరిశోధన సంస్థ హైదరాబాద్ వారు రూపొందించిన మినీ సాయిల్ కిట్లతో మట్టి పరీక్ష విధానంపై శిక్షణ ఇస్తామని తెలిపారు. షెడ్యూల్ కులాల ఉపప్రణాళిక పథకం కింద 20మంది దళిత రైతులకు ఉచితంగా కిట్లు పంపిణీ చేశామన్నారు. నూనె గింజల పరిశోధన సంస్థ శాస్త్రవేత్త రమ్య మాట్లాడుతూ.. నువ్వు పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. సాగులో ఆధునికి వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, సీడ్ సెక్షన్ శ్రీదర్,మాజీఎంపీటీసీ సత్తయ్యమాజీ ఉప సర్పంచ్ శ్రీసైలం ,మ హేష్, రైతులు పాల్గోన్నారు.

## కళ్లెం వీరస్వామిగౌడ్‌కు గౌరవ డాక్టరేట్



మహేశ్వరం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి):మండలంలోని తుక్కుగూడ మున్సిపాలిటీకి చెందిన కళ్లెం వీరస్వామి గౌడ్ సామాజిక సేవలను గుర్తించిన కెనడా రాయల్ అకాడమీ విశ్వవిద్యాలయం బెంగళూరులో శనివారం ఆయనకు డాక్టరేట్‌ను అందజేసింది. లక్షలాది మందికి ఆకలి తీర్చి అన్నదాతగా మానవత్వం చాటుకోవడంతో పాటు వేలాది మంది పేద విద్యార్థులకు స్టేషనరీ అందజేయడం, ఫీజుల చెల్లింపు తదితర సేవలను విశ్వవిద్యాలయం గుర్తించి తుది నివేదికను పరిశీలించిన అనంతరం వీరస్వామిగౌడ్‌ను డాక్టరేట్‌కు ఎంపిక చేశారు. విశ్వవిద్యాలయ ప్రతినిధులు డా.జాన్సన్, డా.సునీత, డా.నాగరాజు తదితర ప్రతినిధుల బృందం వీరస్వామిగౌడ్‌కి డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి కెనడాలోని రాయల్ అకాడమీ గౌరవ డాక్టరేట్‌ని అందజేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా, తన సోదరుడు(అన్న) దివంగత కళ్లెం శ్రీనివాస్‌గౌడ్ స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాని, ఇందులో కుటుంబ సభ్యుల సహకారం కూడా ఉందని తెలిపారు.

## సేవాభావం వ్యక్తి ప్రతిష్టకు దోహదం



అంబలి పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ

కడ్తాల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): సేవాభావం వ్యక్తిప్రతిష్టకు దోహదపడుతుందని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సేవా కార్యక్రమాల్లో ప్రతొక్కరూ పాలుపంచుకోవాలని కోరారు. కడ్తాలలో లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని శనివారం శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ సందర్శించారు. నాయకులు, లయన్స్‌క్లబ్ సభ్యులతో అంబలి పంపిణీచేశారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు, అంబలి కేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు. లయన్స్‌క్లబ్ సేవలను శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యనాయక్, నాయకులు రాజు, విష్ణు, సత్యం, తిరుమలేశ్,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కోర్టు సిల్వర్ జూబ్లీ పైలాన్ ఆవిష్కరణ

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా కోర్టుల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పైలాన్‌ను హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సామ్‌కోషి, విజయ్‌సేన్ రెడ్డిలు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్జిలు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

# హైవే విస్తరణ వేగవంతం

- రోడ్డుకు ఇరువైపులా 75 ఫీట్ల వరకు నిర్మాణాల తొలగింపు షురూ...
- ముమ్మరంగా ఫ్లైఓవర్ నిర్మాణ పనులు

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మేడ్చల్‌లో జాతీయ రహదారి విస్తరణకు అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. రహదారిపై వంతెన పనులకు ఆటంకం కలగకుండా రోడ్డుకిరువైపులా 75ఫీట్ల చొప్పున నిర్మాణాల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కూల్చాల్సిన నిర్మాణాకు మార్కింగ్ వేశారు. యజమానులకు నోటీసులిచ్చారు. మేడ్చల్ పారిశ్రామికవాడ నుంచి ఐటీఐ వరకు వంతెన నిర్మాణాన్ని ఇప్పటికే చేపట్టారు. పిల్లర్లు పూర్తిచేశారు. పనులు ప్రారంభించిన మొదట్లో రోడ్డుకు ఇరువైపులా 50ఫీట్ల మేర వెడల్పు చేసుకున్నారు. వెడల్పు సరిపోక ట్రాఫిక్ జామైతోంది. హైవేకు ఇరుపక్కలా 125ఫీట్ల మేరకు విస్తరించాలని మొదట్లో అధికారులు ప్రతిపాదించి 100ఫీట్లకు కుదించారు. చివరికి హైవేపై కడుతున్న బ్రిడ్జి వద్ద ఇరుపక్కలా 75ఫీట్లకు కుదించి విస్తరణకు నిర్ణయించారు. అంటే 75ఫీట్ల లోపు ఉన్న నిర్మాణాలకు నెల క్రితం మార్కింగ్ చేశారు. కూల్చుతున్న ఇళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌ల యజమానులకు వారం క్రితం నోటీసులిచ్చారు. హైవేపై నిర్మించే వంతెనకు పిల్లర్ల పనులు పూర్తి కావటంతో వాటిపై ఏర్పాటు చేసే వడయాక్ట్(బిల్లలు) పనులు చేపట్టాల్సి ఉంది. ఈ క్రమంలో 75 అడుగుల లోపు ఉన్న నిర్మాణాలను పూర్తిగా తొలగించేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేయనున్నారు. ఇలా చేస్తేనే పిల్లర్లపై రూఫ్ వేసే వీలుంటుంది.

**సేఫ్ జోన్‌లో పెద్ద భవనాలు..**

రోడ్డుకు ఇరువైపులా చేస్తున్న విస్తరణలో పట్టణంలోని చాలా వరకు పెద్ద భవనాలు సేఫ్ జోన్‌లో ఉన్నాయి. అధికారులు 75 అడుగుల లోపు మార్కింగ్ చేసి చిన్నచిన్న కట్టడాలు, షెడ్లు తొలగిస్తున్నారు. పనులు ప్రారంభించన నాటి నుంచి రోడ్డు వెడల్పులో ఎంత వరకు విస్తరిస్తారోనని స్థానికులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అధికారులు విస్తరణకు తెరలేపటంతో 44వ నంబర్ హైవే పక్కనున్న ఇళ్ల యజమానుల్లో చాలా మందికి ఉపశమనం లభించింది.



మేడ్చల్ పట్టణంలో జాతీయ రహదారి

**త్వరలో నిర్మాణాలను తొలగిస్తాం**

రోడ్డు విస్తరణలో సేకరించే స్థలాలను ఖారరు చేశాం. రోడ్డుకు ఇరుపులా 75అడుగుల వరకు ఉన్న నిర్మాణాలకు జాతీయ రహదారుల అధికారులు ఇప్పటికే మార్కింగ్ చేశారు. మార్కింగ్ చేసిన నిర్మాణాల యజమానులకు వారం రోజుల క్రితమే నోటీసులు జారీ చేశాం. స్థలం కోల్పోతున్న వారు తమ ఆస్తికి సంబంధించిన దస్తావేజులతో మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలి. దాని ప్రకారం వారికి పరిహారం చెల్లిస్తాం.

- నాగిరెడ్డి, కమిషనర్, మేడ్చల్ మునిసిపాలిటీ

## రైతులకు పూర్తిస్థాయి పరిహారమందించాలి


మేడిపల్లిలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు

యాచారం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీ కోసం తీసుకున్న భూములకు పూర్తిస్థాయి పరిహారం చెల్లింపు, ఇంటిస్థలం కేటాయించేదాక భూములకు ఫెన్సింగ్ వేయొద్దని సీపీఎం నాయకులు అంజయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మేడిపల్లిలో పార్టీ కార్యకర్తలతో కలిసి జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. 45జీవో తెచ్చి గత ప్రభుత్వం పేదలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. భూములు తీసుకున్నా పూర్తిస్థాయి పరిహారం ఇవ్వలేదన్నారు. ఇంటి స్థలం సర్టిఫికెట్లు సైతం రైతులకు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. 2500 ఎకరాల భూమికి సంబంధించి కోర్టులో కేసులుండగా భూమి స్వాధీనానికి రెవెన్యూ అధికారులు పూనుకోవడం సరికాదన్నారు. పోలీసులు రైతుల భూముల జోలికి రావద్దని చెప్పారు. ఫ్యూచర్‌సిటీ పేరుతో మరోసారి ప్రభుత్వం భూములను లాక్కునే కుట్ర చేస్తోందన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో 'చలో కలెక్టరేట్ ముట్టడి' తలపెడితే పోలీసులు కావాలనే అనుమతివ్వకుండా ఇబ్బందులు పెట్టడం అప్రజాస్వామికం అన్నారు. త్వరలో కలెక్టరేట్‌కు పాదయాత్ర చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాకేశ్, యాదమ్మ, శ్రీకాంత్, భూషణ్, రాజు తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో పల్లకీ సేవ

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పరిధి చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం అంజనేయస్వామి పల్లకి సేవను నిర్వహించారు. అంజనేయుడికి ప్రత్యేక పూజల అనంతరం ఆలయం చుట్టు స్వామి ఉత్సవ విగ్రహంతో పల్లకి సేవను కొనసాగించారు. భజనలు చేస్తూ, భక్తి గీతాలను ఆలపిస్తూ పల్లకి సేవను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను ఇచ్చి, అన్నదానం చేశారు. ఆదివారం నిర్వహించే శ్రీరామ నవమి ఉత్సవం కోసం ఎల్. కుమార్‌గౌడ్ 11వేలు, శంకర్‌గౌడ్ 5,116 రూపాయలు, పురుషోత్తంరెడ్డి ఐదు వేలు, నుప్ప కృష్ణయ్య, 3,339 రూపాయలను విరాళంగా ఇచ్చారు. శ్రీరామ నవమి ఉత్సవానికి సహకారం అందిస్తున్న దాతలకు మాజీ సర్పంచ్, ఆలయ అభివృద్ధి పర్యవేక్షకుడు పి. శ్రీశైలంగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.


ఆంజనేయస్వామి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

## వీఆర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డప్పుల పంపిణీ

మంచాల, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి):గ్రామాల్లో తమ సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని వీఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధి వివిధ గ్రామాలకు వెయ్యి డప్పుల పంపిణీలో భాగంగా శనివారం అస్మత్‌పూర్, జాపాలలో డప్పులు పంపిణీ చేశారు. వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ సంస్థ తరఫున అన్ని గ్రామాల్లో నీటిఫిల్టర్‌లు ఏర్పాటు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎల్.చంద్రశేఖరరెడ్డి, నాయకులు హరిప్రసాద్, నాహీద్‌బేగం, మల్లప్ప, మాదిగ జేఏసీ నియోజకవర్గ చైర్మన్ కె.భాస్కర్, సతీష్, పరమేశ్, వీరేశం, ఫౌండేషన్ సభ్యుడు అశ్వాల బాల్‌రాజ్ పాల్గొన్నారు.


అస్మత్‌పూర్‌లో డప్పులు పంపిణీ చేస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

# సీతారాముల కల్యాణం చూతము రారండి..

- నేడు ఆలయాల్లో సీతారామచంద్రుల పరిణయోత్సవాలు


మైసిగండిలోని రామాలయం


ఆలయంలోని రాములవారి మూల విరాట్


మైసిగండి రామాలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఫౌండర్ ట్రస్టీ సిరోలి పంతూ తదితరులు

ఆమనగల్లు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీరామ నవమి పర్వదినాన్నిపురస్కరించుకొని ఆదివారం(నేడు) జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, మాడ్గుల మండలాల పరిధిలోని ప్రముఖ ఆలయాలు ముస్తాబయ్యాయి. కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాలను లైట్లు, తోరణాలతో అలంకరించారు. మైసిగండి రామాలయంలో రాములోరి కల్యాణోత్సవాన్ని ప్రభుత్వ లాంచనాలతో వైభవంగా నిర్వహిస్తారు. వివిధ జిల్లాల భక్తులు తరలిరానున్నారు. ఏర్పాట్లను శనివారం ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రమావత్ సిరోలిపంతూ, ఈఓ స్నేహలత, నాయకులు, సిబ్బందితో పరిశీలించారు. అలాగే కడ్తాల మండలం బాలాజీనగర్ తండా సమీపంలోని ధనరాశి పర్వతంపైగల రాధాకృష్ణ ఆలయం కూడా ముస్తాబైంది. ఆమనగల్లులోని ఆంజనేయాలనం, అంతిరింతిరికొండ ప్రసన్నాంజనేయాలయం, మంగళపల్లి, ఆయ్యసాగర్, ఆకుతోటపల్లి, చరికొండ, శెట్టిపల్లి, పోలెపల్లి, కడ్తాల చెన్నకేశవస్వామి, మక్తమాదారం, చల్లంపల్లి, రావిచెడ్, మాడ్గులలోని హనుమాన్ ఆలయం, వెల్జాల, రాంపూర్, తలకొండపల్లి, పడకల్, గట్టిప్పలపల్లిలోని ఆలయాల్లో నవమి వేడుకలు నిర్వహిస్తారు.

**వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు**

షాద్‌నగర్ అర్బన్: షాద్‌నగర్‌లోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నుంచి బ్రహ్మోత్సవాలు మొదలవుతున్నాయి. ఈ నెల 12 వరకు కొనసాగుతాయి. వనపర్తి సంస్థానాధీశుడు రాజా నవై వెంకటరెడ్డి తన తల్లి పేరిట పెద్దజానంపేటకు ఉత్తరాన 300ఏళ్ల క్రితమే లక్ష్మీవేంకటేశ్వరస్వామి సప్తఆలయ సముదాయాన్ని నిర్మించారు. శిథిలావస్థకు చేరిన ఈ ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, దాతలు అభివృద్ధి చేశారు. ఈ ఆలయంలో యేటా బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి ఉత్సవం, శ్రీరామ నవమి ఉత్సవాలు, నెలనెలా శ్రవణ నక్షత్రం రోజు స్వామి కల్యాణోత్సవాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు నేడు ప్రారంభమై శనివారంతో ముగుస్తాయి. కల్యాణోత్సవాలు,దర్శనాలు, అన్నదాన కార్యక్రమాల కోసం ఏర్పాట్లు చేశారు. అలాగే ఆలయాన్ని సర్వాంగ సుందరంగా మార్చారు. జాతరను పురస్కరించుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. 6న ఉదయం 11గంటలకు సీతారాముల కల్యాణోత్సవంతో ఉత్సవాలు ప్రారంభమై 12నసాయంత్రం 5గంటలకు బండ్లు తిరుగే జాతరతో ఉత్సవాలు ముగుస్తాయి.


షాద్‌నగర్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ ద్వారం

**ముస్తాబైన రాధాకృష్ణ దేవాలయం**

కడ్తాల్: చల్లంపల్లి బాలాజీనగర్ సమపంలో గల ప్రసిద్ధ రాధాకృష్ణస్వామి ఆలయం వార్షికోత్సవాలకు ముస్తాబైంది. ఆదివారం నుంచి 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారికి చేరువలో హైదరాబాద్‌కు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధనరాశి పర్వతంపై బాలాజీనగర్ తండాకు చెందిన బిచ్యానాయక్ రూ.కోట్ల వ్యయంతో రాధాకృష్ణ, సీతారామచంద్రస్వామి, హనుమాన్ ఆలయాలను నిర్మించారు. వివిధ ఉత్సవాల సందర్భాల్లో చిన జీయర్‌స్వామి సందర్శనతో ఈ ఆలయం మరింత ప్రాచుర్యం పొందింది.

ఉత్సవాలకు ముస్తాబైన రాధాకృష్ణ ఆలయం →


## పాత జాతీయ రహదారికి విద్యుత్ వెలుగులు


సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ చౌరస్తా నుంచి జాతీయ రహదారి వై జంక్షన్ వరకు పాత జాతీయ రహదారిపై విద్యుత్ వెలుగులను ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. నాలుగు లేన్ల విస్తరణ పనులను పూర్తిచేసిన పాత జాతీయ రహదారి మధ్యలో లైట్ల ఏర్పాటుకు శనివారం ఎమ్మెల్యే సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించారు. 1.58 కోట్లతో పనులు చేస్తామని తెలిపారు. షాద్‌నగర్ చౌరస్తా నుంచి వై జంక్షన్ వరకు నాలుగు కిలో మీటర్లు విద్యుత్ కాంతులు వెదజల్లుతాయని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునీత, కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య, కృష్ణారెడ్డి, పి.వెంకట్‌రాంరెడ్డి, బస్వం, శ్రీనివాస్‌యాదవ్, పి.శ్రీశైలంగౌడ్, తుపాకుల శేఖర్, బాల్‌రాజ్‌యాదవ్, కరుణాకర్, ముబారక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూర్‌ను సుందరంగా తీర్చిదిద్దుతా**

కొత్తూర్: కొత్తూర్ మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. కొత్తూరులోని ప్రధానరహదారిలో బటర్‌ఫ్లై లైట్లను ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తూర్ పట్టణానికి, జేపీ దర్గా రోడ్డు, కుమ్మరిగూడ గ్రామాలకు కోట్లాది రుపాయలతో బీటీ రోడ్లను వేసిందని గుర్తు చేశారు. మునిసిపాలిటీలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జోలీ రవీందర్, కమీషనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మండల శాఖాల అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.దేవేందర్‌యాదవ్, రాజేందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమోని దేవేందర్‌ముదిరాజ్, జనార్ధన్‌చారి, జెనిగె జగన్, ఇందూరి శ్రీనివాస్, ఎమ్మె సత్తయ్య, చిల్కామర్రి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## అండర్‌పాస్‌లు నిర్మించండి


ఎంపీ రాజేందర్‌కు వివరిస్తున్న సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి అంకుశాపూర్, హెచ్‌పీసీఎల్ వద్ద అండర్ పాస్‌లు నిర్మించాలని మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి శనివారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం ఇచ్చారు. అండర్‌పాస్‌లు లేక అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇదే విషయమై జాతీయ రహదారుల అధికారులకు వినతి పత్రాలు అందజేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రమాదాల నివారణకు అండర్ పాస్‌ల నిర్మాణమే పరిష్కారమని తెలిపారు. కార్యక్రమంలో వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి పీడీ దుర్గప్రసాద్ పాల్గొన్నారు.

## కందులు, మొక్కజొన్న, పసుపు బీట్లు

ధారూరు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ధారూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం సాయంత్రం కందులు, మొక్కజొన్న, వేరుశనగ, పసుపు పంట బీట్లు నిర్వహించారు. ఎర్ర కందులు క్వింటాలు రూ.6,900 నుంచి రూ.7,440ల వరకు, మొక్కజొన్న రూ.2,150 నుంచి 2,300, వేరుశనగ క్వింటాలుకు రూ.4,900 నుంచి రూ.5,300, పసుపు క్వింటాలుకు రూ.10వేల నుంచి 11వేల ధర పలికింది. ఎర్రకందులు 326.5క్వింటాళ్లు, మొక్కజొన్న 129క్వింటాళ్లు, వేరుశనగ 10.5క్వింటాళ్లు, పసుపు1.20క్వింటాళ్ల క్రయవిక్రయాలు జరిగాయని మార్కెట్ అధికారి సిద్దమ్మ తెలిపారు.

## షార్ట్ ఫిలిం పోస్టర్ ఆవిష్కరణ

కొడంగల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): షార్ట్ ఫిలిం పోస్టర్‌ను మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణంరాజు ఆవిష్కరించారు. కొడంగల్ మండలం చిట్లపల్లికి చెందిన అబ్దుల్ రెహ్మాన్ దర్శకత్వంలో చిత్రీకరించిన షార్ట్ ఫిలిం నైట్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ యువకుల్లో మంచి ప్రతిభ ఉందని, నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి షార్ట్ ఫిలింలు దోహదపడతాయన్నారు. ఈ నెలాఖరుకు షార్ట్ ఫిలింను విడుదల చేస్తామని రెహ్మాన్ తెలిపారు. కార్యక్రమంలో రమేశ్‌బాబు, జె.కృష్ణంరాజు, వెంకటేశం, షార్ట్ ఫిలిం పాత్రధారులు మహేశ్, సరిత, కృష్ణచారి, సాయిలు, సంతోశ్, శ్రీనివాస్, మహమూద్, పాల్గొన్నారు.

# పడకేసిన పల్లె పాలన

(5వ పేజీ తరువాయి)

నెట్టుకొస్తున్నారు. మేజర్ పంచాయతీల ఆర్థిక పరిస్థితి కొంత మెరుగ్గానే ఉన్నా చిన్నచిన్న పంచాయతీల పరిస్థితి అధ్వానంగా మారింది. అభివృద్ధి పనులు సంగతేమోకానీ అందుబాటులో నిధులు లేక కార్మికులకు సరిగా జీతాలు ఇవ్వడం లేదు. పలుచోట్ల మూడు నెలలకోసారి కార్మికులు జీతాలు ఇస్తున్నారు.

**అభివృద్ధికి ఆటంకాలు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయి. మేజర్ పంచాయతీల్లో కార్యదర్శులు అత్యవసర పనులకు అందుబాటులో ఉన్న నిధులు వినియోగిస్తున్నారు. చిన్న పంచాయతీల్లో ఆ పరిస్థితి లేదు. దీంతో చిన్న పంచాయతీల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రత్యేకాధికారులు కూడా పట్టించుకోక అనేక గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తోంది. మార్చి నుంచి ఎండలు తీవ్రంగా కాడంతో బోర్లు ఎండిపోతున్నాయి. అనేక చోట్ల మోటార్లు కాలిపోతున్నాయి. వీటిని మరమ్మతులకు సైతం పంచాయతీల్లో నిధుల్లేవు. ప్రస్తుతం ఆస్తి పన్ను, నిర్మాణ అనుమతి పన్నులు వసూలు చేసి ట్రెజరీలో జమచేస్తున్నారు. పంచాయతీల్లో ఏదైనా అత్యవసరమైనా వీటిని డ్రా చేసుకునేందుకు వెసులుబాటు లేక పంచాయతీలు విలవిలవిల్లాడుతున్నాయి.

**నెలకొంటున్న నీటి సమస్య**

వేసవిలో గ్రామాలు, తండాల్లో తాగునీటి సమస్య పెరుగుతోంది. మోటార్లు కాలిపోవడం, బోర్లు పనిచేయక ప్రజలు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు పరిష్కరించేందుకు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కార్యదర్శులు సతమతమవుతున్నారు. చిన్న చిన్న పనులకు సంబంధించి గతంలో ఇచ్చిన చెక్కులు కూడా అనేక చోట్ల క్లియర్ కావడం లేదు. గత ఆర్థిక సంవత్సరం మార్చితో ముగియడంతో గతంలో ఇచ్చిన చెక్‌లు భవిష్యత్తులో కూడా చెల్లుబాటయ్యే పరిస్థితి లేదు. దీంతో పనులు చేసిన వారు బకాయిలకు సంబంధించి మరోసారి ఏప్రిల్ తర్వాత తేదీతో కొత్త చెక్‌లు తీసుకోవాల్సి ఉంది. ఇదిలా ఉంటే జీతాలు అందక ఇబ్బందులు పడుతున్న పంచాయతీ కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్లు ఏప్రిల్ నెలలోనైనా తమకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# చామగడ్డకు కేరాఫ్ నాగన్‌పల్లి


(5వ పేజీ తరువాయి)

పండిస్తూ నిత్యం టన్నుల్లో దిగుబడి సాధిస్తున్నారు. ఈ గ్రామం నుంచి హైదరాబాద్‌లోని వివిధ మార్కెట్లకు చామగడ్డ సరఫరా అవుతోంది. ఏడాది పొడవునా పంట దిగుబడి ఉంటుందని రైతులు చెబుతున్నారు. నాలుగు ఎకరాల్లో పంట సాగుచేస్తే రూ.3లక్షల నుంచి రూ.4లక్షల వరకు పెట్టుబడి అవుతోందని, దిగుబడికి వచ్చినప్పుడు రూ.20లక్షల వరకు ఆదాయం వస్తుందంటున్నారు.

**రైతులకు లాభాలు.. కూలీలకు ఉపాధి**

చామగడ్డ సాగు రైతులకు కాసుల వర్షం కురిపిస్తోంది. తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయం వస్తుంది. ఇతర పంటలతో పోల్చితే చామగడ్డ పంట మేలు అంటున్నారు రైతులు. ఈ పంట సాగుతో గ్రామంలోని కూలీలకు కూడా అదే స్థాయిలో ఉపాధి దొరుకుతుంది. రోజుకు ఒక్కొక్కరి రూ.400కి పైగా కూలి లభిస్తుంది. ఒక్కో రైతు వద్ద 16 నుంచి 17 మంది పనిచేయాల్సి వస్తుంది. పంట సాగు చేసినప్పటి నుంచి కోయడం, గడ్డ తీయడం, నీళ్లలో కడగడం, సంచుల్లో నింపడం తదితర పనులు చేస్తూ కూలీలు ఉపాధి పొందుతున్నారు. సంచుల్లో నింపిన తర్వాత డీసీఎంలో ఎక్కించే వరకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తోంది.

**సంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పాలి**



సంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పి ఆరుతడి పంటలు సాగు చేయాలి. ఆకుకూరలు, కాయకూరలతో పాటు ఆయిల్‌పాం, అవకాడ పంటలు పండించాలి. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పద్ధతులను పాటిస్తూ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల వైపు మొగ్గు చూపాలి. పంటలు పండించేటప్పుడు రైతులు జాగ్రత్తలు పాటిస్తే తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయం పొందొచ్చు.

- నవీన, ఉద్యానశాఖ అధికారి, ఇబ్రహీంపట్నం

# సన్న బియ్యంతో పేదలకు నాణ్యమైన భోజనం


ఇబ్రహీంపట్నంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజలు కూడా సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం చేయాలని ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తోందని, చరిత్రాత్మకమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఇబ్రహీంపట్నంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ పథకాన్ని రేవంత్‌రెడ్డి సర్కార్ అమలు చేస్తోందన్నారు. అర్హులంతా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా మూడు లక్షల వరకు స్వయం ఉపాధి రుణాలు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఏర్పాటయ్యే పరిశ్రమల్లో యువత, మహిళలకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో కె.అనంతరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ సునీతారెడ్డి, ఇబ్రహీంపట్నం, గడ్డిఅన్నారం ఏఎంసీ చైర్మన్లు గురునాథ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఉప్పరిగూడ ప్యాక్స్ చైర్మన్ పాండురంగారెడ్డి, నాయకులు మహిపాల్, భానుబాబు, ఆకుల ఆనంద్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

## అంబులెన్స్ అందించడం సంతోషకరం

- ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి



వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి అంబులెన్స్ అందజేసిన ఎంపీ, నిర్వాహకులు

వికారాబాద్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి):వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వేనిరావు ఫౌండేషన్ అంబులెన్స్‌ను అందించడం సంతోషకరమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం అంబులెన్స్‌ను ఎంపీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వేనిరావు ఫౌండేషన్ నిర్వాహకురాలు రత్న, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు సదానందరెడ్డి, వడ్ల నందు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రి కోర్సు నేర్పించడం అభినందనీయం

చేవెళ్ల, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగానికి మద్దతుగా విద్యా సంస్థలను నిర్వహించడం అభినందనీయమని కేంద్ర హోం శాఖ మాజీ కార్యదర్శి, పద్మభూషణ్. పద్మనాభయ్య(రిటైర్డ్ ఐఏఎస్) అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సాగర్‌ఫుడ్స్ అండ్ అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ కాలేజీలో డిగ్రీ ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. మొత్తం 143మంది విద్యార్థులకు డిప్లొమాలు అందజేశారు. కార్యక్రమంలో పద్మనాభయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... యువ నిపుణులు సాంకేతికతను స్వీకరించి, దేశ సాగు రంగాన్ని అభివృద్ధి పథంలో నడపాలని సూచించారు. వ్యవసాయంలో మేనేజ్‌మెంట్ విద్య అందించడమన్నదే ఒక ముందుచూపు నిర్ణయం అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సాధారణంగా ఇంజినీరింగ్, మెడికల్ విద్యపై దృష్టి సారిస్తున్న సమయంలో, వ్యవసాయ రంగానికి కోర్సు అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సాగర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ కె.ప్రతాప్‌రెడ్డి, విద్యా సంస్థల వ్యవస్థాపకుడు డబ్ల్యూ.ఆర్.రెడ్డి, కార్యదర్శి మాలతిరెడ్డి, డైరెక్టర్ కేవీ.రాజు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో పద్మనాభయ్య, కాలేజీ నిర్వాహకులు

## వీధి నాటకాలను ప్రోత్సహించాలి

పెద్దేముల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): వీధి నాటకాలను ప్రోత్సహించాలని ఆర్‌టీవీఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మంబాపూర్‌లో నల్లపోచమ్మ వీధి నాటకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒకప్పుడు ప్రతీ గ్రామంలో నాటక ప్రదర్శనలు జోరుగా సాగుతుండేవని అన్నారు. సినీ మాయలో పడి ప్రజలు వీధినాటకాలకు దూరమవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభారాణి, యువనాయకులు మహిపాల్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వీధినాటకాన్ని ప్రారంభిస్తున్న బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి

# రాములోరి కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి

- ఆలయాలను ముస్తాబు చేసిన నిర్వాహకులు
- నేడు సీతారామచంద్రస్వామి పరిణయం

శంషాబాద్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని పలు దేవాయాలు శనివారం ముస్తాబయ్యాయి. మధురానగర్ పోచమ్మతల్లి దేవాలయం, మధురానగర్ సంతోషీమాతా ఆలయం, వేంకటేశ్వరస్వామి ఆలయం, సాతంరాయి రామచంద్రస్వామి దేవాలయాలను నిర్వాహకులు ముస్తాబు చేశారు. కల్యాణ వేదిక ఏర్పాటుతో పాటు షామియానాలు ఏర్పాటు చేశారు.


శంషాబాద్ : వేడుకలకు ముస్తాబైన సాతంరాయిలోని రామాలయం

### సీతారాములకు ఘనంగా అభిషేకం

**తలకొండపల్లి :** మండల పరిధిలోని రామకృష్ణాపురం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణం నేపథ్యంలో నూతనంగా తీసుకువచ్చిన స్వామివార్ల పంచలోహ విగ్రహాలకు పూజలు, అభిషేకాలు చేశారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాసు శ్రీనివాస్‌రెడ్డి, తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి దంపతులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నాయకులు తదితరులున్నారు.


కడ్తాల్ : గణపతి పూజలో భక్తులు

### వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**కడ్తాల్ :** మైసిగండి రామాలయంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీకోదండ రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈవో స్నేహలత, ఉత్సవ నిర్వాహకుడు రామావత్ భాస్కర్‌లతో కలిసి ఫౌండర్‌ట్రస్టీ రామావత్ సిరోలి పంతూ ఉత్సవాలను ప్రారంభించారు. తెల్లవారుజామున ఆలయ అర్చకులు, వేదపండితులు సుప్రభాత సేవతో స్వామివారికి మేలుపుకొలుపు పాడారు. అనంతరం సీతారాముల మూలవిరాట్‌లను పట్టు వస్త్రాలతో అలంకరించి విఘ్నేశ్వర పూజ, పుణ్యహవాచనం, అఖండ జ్యోతి స్థాపన, ధ్వజారోహనం, హోమశాల ప్రవేశం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచే కాక హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు జిల్లాల నుంచి భక్తుల రాక నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్పీ జ్యోతి, ఈవో స్నేహలత, అర్చకులు నాయకులు ఆలయ సిబ్బంది, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆలయాభివృద్ధికి సహకరించాలి

**చేవెళ్ల :** ఆలయ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడ్‌పల్లిలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణం కోసం రూ.2లక్షల విరాళం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు. గ్రామస్తులు, మాజీ ప్రతినిధులున్నారు.

### కల్యాణోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**శంషాబాద్ రూరల్ :** తొండుపల్లి, కిషన్‌గూడలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. శనివారం గ్రామానికి చెందిన పారేపల్లి శ్రీనివాస్‌గౌడ్, పెదిరిపాడు ప్రవీణ్‌గౌడ్, రాజుగౌడ్, పారేపల్లి నవీన్‌గౌడ్, పెంటయ్య, రాజు, నాగరాజు, దొడ్డి దర్శన్ ఎమ్మెల్యేను కలిసి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు.

### ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**షాబాద్ :** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, సీఆర్పీఎఫ్ ఎస్పీ డాక్టర్ బాల్‌రాజ్, ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి అన్నారు. శనివారం కొమరబండలో బుగ్గరామేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య సోదరులు గడ్డం రమేష్, ఉడుత శ్రీనివాస్, గడ్డం నాగరాజ్, గడ్డం దయానంద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి కొమరబండకు చెందిన చేవెళ్ల సుభాష్‌చంద్రబోస్ ఇత్తడి తొడుగును చేయించారు. పీఏసీఎస్‌వైస్ చైర్మన్ మల్లేష్, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రవీందర్, నర్సింహులు, మహేందర్‌గౌడ్, సురేందర్, ఆర్యవైశ్య నాయకులు పూర్ణచందర్, కిషోర్, మల్లేష్, వెంకటేష్, శ్రీహరి, శ్రీనివాస్, సంఘమేశ్వర్, ఆంజనేయులు, అఖిల్, మనీష్, విశాల్ పాల్గొన్నారు.

### కనుల పండువగా ధ్వజారోహణం

షాబాద్ మండలం సీతారాంపూర్‌లో శ్రీ రామచంద్ర స్వామి ఆలయంలో ధ్వజారోహణం వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో భజనలు, కోలాటాలతో భక్తులు స్వామివారిని కీర్తిస్తూ పాటలు పాడుకుంటూ ధ్వజారోహణంలో పాల్గొన్నారు. నేడు(ఆదివారం) 12 గంటలకు సీతారామచంద్రస్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు.


షాబాద్ : కొమరబండ బుగ్గరామేశ్వరాలయంలో పూజలో భక్తులు, నాయకులు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల ఇంటి కల సాకారం


ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నాయకులు

కేశంపేట, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల ఇంటికల సాకారమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గూడ వీరేశ్ అన్నారు. మండల పరిధిలోని పోమాల్‌పల్లిలో పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను శనివారం మండల నాయకులతో కలిసి పరిశీలించారు. 36 ఇళ్ల నిర్మాణం జరుగుతుందని, బేస్‌మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేష్, నాయకులున్నారు.

## పేదలకు వరం.. సీఎంఆర్ఎఫ్

మాడ్గుల, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): గుడితండాకు చెందిన వడ్యావత్ బుజ్జి అనారోగ్యంతో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన రూ.19,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అందజేశారు.



# సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

(5వ పేజీ తరువాయి)

జరిపిన పూజకు వినియోగించారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో ఏప్రిల్ 22-23న కొత్త వ్యవసాయ స్టార్టప్‌లను ప్రోత్సహించే విధంగా సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఐసీఏఆర్ సంస్థ పెస్టిసైడ్‌ను దూరం చేసి సేంద్రియ వ్యవసాయాన్ని వృద్ధి చేసే విధంగా సహకారం అందిస్తుందని వివరించారు. సేంద్రియ వ్యవసాయంపూ యువతీయువకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తామన్నారు. ఐసీఏఆర్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంపై చిన్నసన్నకారు రైతులకు అవగాహన కల్పిస్తే ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం అవలంబించేందుకు తాను 18దేశాలలో పర్యటించానని, కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉందని వివరించారు. కూరగాయ పంటలలో విప్లవోద్యమాన్ని సృష్టించాలని, సేంద్రీయ వ్యవసాయాన్ని వాక్సినేషన్ కార్యక్రమంలా చేపట్టాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, విజయవాడ ఎమ్మెల్యే సుజనాచౌదరి, అఖిల భారత కార్యకారిణి సదస్యులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వి.భాగయ్య, ఏకలవ్య ఫౌండేషన్ చైర్మన్ పీవీ.రావు తదితరులు ఉన్నారు.

**ప్రాచీన పద్ధతులను అనుసరించాలి : ఎంపీ కొండా**


మాట్లాడుతున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

రైతులు ప్రాచీన వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తేనే లాభసాటిగా ఉంటుందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. పంటలు పూర్తయిన అనంతరం పొలాల్లో నిప్పు పెట్టరాదన్నారు. భూమిలోనే వేసి దున్నితే సారం పెరుగుతుందని వివరించారు. ప్రస్తుతం మనం వినియోగించే కూరగాయలన్నీ విదేశాలకు చెందినవేనని ఆయన వివరించారు. మన పంటలు కొర్రలు, అండుకొర్రలు, సామలు, ఊదలు, అరికలు, తోటకూర, చుక్కకూర, పాలకూర, పొన్నగంటి కూర, అనగంకాయ(సొరకాయ) తదితర వాటికి క్రిమిసంహారక మందులు అవసరం లేదని ఆయన ఉదాహరణగా వివరించారు. గ్రామాలలో బయోగ్యాస్ ప్లాంటును వినియోగంలోకి తెస్తే దానితో విద్యుత్, గ్యాసు, ఎరువు ఉత్పత్తి అవుతుందని వివరించారు.

**వ్యవసాయమే జీవనాధారం : ఎమ్మెల్యే యాదయ్య**

మన దేశానికి వ్యవసాయమే జీవనాధారమని, అప్పట్లో రసాయనిక ఎరువులు వాడేవారు కాదని ప్రస్తుతం పూర్తిగా రసాయనికి ఎరువులపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని ఎమ్మెల్యే కాల యాదయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రసాయనిక ఎరువులు వాడటంతో ప్రకృతి నాశనం అవుతుందని , సేంద్రీయ వ్యవసాయం చేస్తే పర్యావరణ పరిరక్షణతో పాటుగా ఆరోగ్యమైన జీవితాన్ని పొందవచ్చన్నారు.

**రైతులు స్వతంత్రాన్ని కోల్పోయారు.**

**- అఖిల భారత కార్యకారిణి సదస్యులు భాగయ్య**

రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు దృష్టి సారిస్తే సత్ఫలితాలు వస్తాయని అఖిల భారత కార్యకారిణి సదస్యులు భాగయ్య వివరించారు. రసాయనిక ఎరువులు వినియోగంతో స్వతంత్రాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేయాలని, ఆవుపేడ, మూత్రం తదితర సేంద్రీయ పదార్థాలు భూమిలో వేయడం ద్వారా భూమి సారవంతం కావడంతో పాటుగా పర్యావరణాన్ని సంరక్షించవచ్చన్నారు.

## డీసీసీ ఉపాధ్యక్షుడికి నాయకుల పరామర్శ

తలకొండపల్లి, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): డీసీసీ ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డిని శనివారం ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. చౌదర్‌పల్లికి చెందిన భగవాన్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స అనంతరం ఇంటికి చేరుకొని విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ మేరకు నర్సింహ కాంగ్రెస్ నేతలతో కలిసి భగవాన్‌రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మార్కెట్ డైరెక్టర్ అజీం, డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్, కాంగ్రెస్ కడ్తాల మండలాధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు డిగ్రీ కృష్ణ, ఆరిఫ్, రవి, కిరణ్‌రెడ్డి, రాజిరెడ్డి, శంకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



## ప్రశాంతంగా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కడ్తాల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ఆలిండియా సైనిక్ స్కూల్-2025 ప్రవేశ పరీక్ష కడ్తాల మండల కేంద్రం సమీపంలోని ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై స్కూల్‌లో శనివారం ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2గంటల నుంచి 4.30 గంటల వరకు పరీక్ష కొనసాగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు గంటముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. 1200 మంది విద్యార్థులకుగాను 930 మంది హాజరైనట్లు సూపరింటెండెంట్ డాక్టర్ సంజీవ్‌నాంపల్లి తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని పరిశీలకులు శ్రీనివాస్, భరత్, మమతాదేవిలు తెలిపారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

దళితుల హక్కుల సాధన, అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాల వద్ద పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు.


చేవెళ్ల : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య తదితరులు


కందుకూరు : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి


మొయినాబాద్ రూరల్ : జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భీంభరత్ తదితరులు


షాద్‌నగర్ అర్బన్ : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తదితరులు


కొత్తూర్ : జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


యాచారం : జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

కేశంపేట : రక్తదానం చేస్తున్న యువకులు





చౌదరిగూడ : కొందుర్గులో నిర్వహించిన జయంతిలో నాయకులు

## క్రైం కార్నర్

### రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

షాద్‌నగర్ రూరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై శరత్ తెలిపారు. సుమారు 35 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ సెల్ నెంబర్ : 87125-67017కు సమాచారం ఇవ్వాలని కోరారు.

### 9 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

మాడ్గుల, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని మాడ్గుల పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాగిళ్ళ శివారులో పోలీసులు పట్టుకున్నారు. ఈమేరకు బియ్యాన్ని ట్రాలీ ఆటోలో మిల్లుకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. 9 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకొని ఆటోను సీజ్‌చేసి.. డ్రైవర్ జెనిగెల మహేష్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ వేణుగోపాల్‌రావు తెలిపారు.

### వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యమైన సంఘటన శంషాబాద్ మండలంలో చోటుచేసుకుంది. సీఐ నరేందర్ రెడ్డి కథనం మేరకు.. శంషాబాద్ మండలంలోని మదన్‌పల్లికి చెందిన కుమ్మరి జంగయ్య కుటుంబసభ్యులతో కలిసి మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లోని లంగర్‌హౌస్‌కు వచ్చి అక్కడే నివాసముంటున్నాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు తరచూ గొడవ పడేవారు. రెండు నెలల క్రితం భార్య భాగ్యలక్ష్మి జంగయ్యతో గొడపడి తన పిల్లలతో కలిసి తల్లిగారి ఇంటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి జంగయ్య లంగర్‌హౌస్‌లో ఒంటరిగా ఉంటున్నాడు. అప్పుడప్పుడు మదన్‌పల్లికి వెళ్తూ ఉండేవాడు. ఈక్రమంలో భార్య తనను వేధిస్తోందని జంగయ్య తెలిసినవారికి చెబుతుండేవాడు. ఈనెల 2న జంగయ్య మదన్‌పల్లికి వెళ్లిన అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఆచూకీ దొరక్కపోవడంతో జంగయ్య తల్లి చంద్రకళ శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

### లారీ బోల్తా.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**యూరియా లోడ్‌తో వెళుతుండగా ఘటన**

కేశంపేట, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): యూరియా లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తాపడిన ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలైనాయి. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి 450 బస్తాల యూరియా లోడ్‌తో వస్తున్న లారీ మార్గమధ్యలో తులవానిగడ్డ-అల్వాల చౌరస్తా మధ్యలో కల్వర్టు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ షేక్ అయూబ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాద ఘటనపై స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108ఈఎంటీ రామచందర్ హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరకున్నారు. పోలీసులు సహకారంతో గాయపడిన డ్రైవర్‌కు ప్రాథమిక చికిత్స అందించి, షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడే చికిత్స పొందుతున్నాడు. కాగా, యూరియా లోడ్ కేశంపేటలోని శ్రీసాయి ట్రేడర్‌లో డెలివరీ చేయాల్సి ఉంది. ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ నరహరి తెలిపారు.

### ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

కేశంపేట, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నిర్ధవెల్లి సమీపంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు కేశంపేట సీఐ నరహరి తెలిపారు. పీసీలు శ్రీశైలం, పర్వతాలు పెట్రోలింగ్ చేస్తూ నిర్ధవెల్లి గ్రామానికి శనివారం ఉదయం 4గంటలకు చేరుకున్నారు. ఈక్రమంలో నిర్ధవెల్లి నుంచి శ్యామ్‌రావు తండా వైపు ఇసుకలోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి, అనుమతి పత్రాలు చూపాలని కోరగా.. తన వద్ద లేవని డ్రైవర్ మహేష్ చెప్పడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని చెప్పారు. పీసీ శ్రీశైలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరహరి తెలిపారు.

## ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యకర ఉత్పత్తులు

(5వ పేజీ తరువాయి)



మాట్లాడుతున్న మోహన్ గురుస్వామి


పెరిగినట్లయితే 15 నుంచి 20 శాతం మేర ఆహార ఉత్పత్తి తగ్గుతుందన్నారు. గడిచిన ఐదు దశాబ్దాల్లో వ్యవసాయంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. గతంలో ఉన్న 1.20 లక్షల వరి వంగడాల స్థానంలో నేడు కేవలం 3 వేల రకాల విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విత్తనాభివృద్ధి కోసం సరైన కృషి జరగడం లేదని, విత్తన పరిశోధనకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సమావేశంలో మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాల పంపిణీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సాగులో ప్రధానమైంది విత్తనాల ఎంపికేనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దేశీయ సాంప్రదాయ విత్తనాల అవశ్యకత గురించి ప్రభుత్వ పరంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ దిలీప్‌రెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థ నిర్వాహకుడు గున్న రాజేందర్ రెడ్డి, సీజీఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి మామ సూదిని పద్మారెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, రాష్ట్ర సమాచార హక్కు మాజీ కమీషనర్ దిలీప్ రెడ్డి, అన్మాస్‌పల్లి మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు జగన్, జంగారెడ్డి, ఉత్తమ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాగునీటి సరఫరా బంద్

యాచారం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా గౌరీదేవీపల్లిలో 2500 కేవీ సంపుల మరమ్మతు కారణంగా నేడు(ఆదివారం) రాత్రి వరకు మిషన్ భగీరథ నీటి పంపిణీ ఉండదని అధికారులు వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా బోరునీటిని అందించాలని కార్యదర్శులను ఆదేశించామని చెప్పారు. సోమవారం ఉదయం మహేశ్వరం, కందుకూరు, యాచారం, ఇబ్రహీంపట్నం, మంచాల, శంషాబాద్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలకు తాగునీటిని సరఫరా చేస్తామన్నారు.

## మాజీ మంత్రులను కలిసిన దశరథ్ నాయక్



కడ్తాల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, సబితారెడ్డిలను శనివారం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ హైదరాబాద్‌లోని వారి నివాసాల్లో కలిసి సత్కరించారు. కడ్తాల మండలంలో పార్టీ బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాలను దశరథ్ నాయక్ వివరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలు గూర్చి ఎండగట్టాలని హరీశ్‌రావు, సబితారెడ్డిలు తెలిపినట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ రాంబల్‌నాయక్, మాజీ సర్పంచ్ లాల్‌కోట నర్సింహగౌడ్, అంజినాయక్, ఈశ్వర్‌నాయక్, శ్రీనునాయక్, ప్రశాంత్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.